A-69

# UNIVERSITY OF HYDERABAD
# Ph.D. Telugu: 2012

Hall Ticket Number:

INSTRUCTIONS:

1. Write your Hall Ticket Number in the appropriate space provided above.
2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type, leading to disclosure of their Identity in any part of their answer book or objective paper.
3. Candidates are informed to use separate answer book for Part "B"
4. The entire question paper Part- "A", "B" should be tagged together with the answer script and returned.

AWARD OF MARKS

| | Question No. | Marks |
|---|---|---|
| **PART-A** | **I. Marks Secured:** | |
| **PART-B** | **II**<br>**III.**<br>**IV** | |
| | **TOTAL:** | |

# UNIVERSITY OF HYDERABAD

A- 69

## Ph.D. TELUGU: 2012

## Part - A

**Objective Type Questions** Marks: 25

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం. దాన్ని గుర్తించి బ్రాకెట్ లో నింపండి.

---

1. రసాన్ని అనుమితిగా చెప్పినవాడు - ( )

A. అభినవగుప్తుడు B. శ్రీశంకుకుడు C. ఆనందవర్ధనుడు D. భట్టలోల్లటుడు

2. అర, కర కర వంటి శబ్దాల్లో ర ఈ ప్రయత్నంతో ఉచ్చరిస్తాం ( )

A. కంపితం B. నాదం C. తాడితం D. శ్వాసం

3. హరి హర నాథుని స్తుతించిన కవి - ( )

A. అల్లసాని పెద్దన B. పాల్కురికి సోమన C. నాచన సోమన D. ఎర్రన

4. ఇందులో ద్రుతప్రకృతికం కానిది - ( )

A. నేను B. తాను C. రాముడును D. మ్రాను

5. ఎర్రన సూక్తివైచిత్రి ని మొదట గుర్తించిన వాడు - ( )

A. ధారా రామనాథ శాస్త్రి B. శ్రీనాథుడు

C. పిల్లమర్రి పినవీర భద్రుడు D. తెనాలి రామకృష్ణుడు

6. చచ్చుచు పుట్టుచున్ మరల చర్విత చర్వణులైన వారికిన్ – ఇది ఈ ధ్వనికి ఉదాహరణ ( )

A. అర్థాంతర సంక్రమితం B. అత్యంత తిరస్కృతం C కవిప్రౌఢోక్తి సిద్ధం D. అసంలక్ష్యక్రమం

7. ఆచ్ఛిక బహువ్రీహి సమాసం ఈ పదాలతోనే ఉంటుంది - ( )

A. స్త్రీసమాలు B. దేశ్యాలు C ఆచ్ఛికాలు D. తద్భవాలు

8. నడిరేయి – ఏ సమాసం ( )

A. షష్ఠీ తత్పురుష B. విశేషణపూర్వపద కర్మధారయం C ప్రథమాతత్పురుష D. బహువ్రీహి

9. బ్రాహుయీ ఈ ఉపకుటుంబానికి చెందిన ద్రావిడ భాష ( )

A. దక్షిణ B. ఉత్తర C. మధ్య D. తూర్పు

10. పాకశాసని అంటే ఎవరు ( )

A. వంటచేసేవాడు B. కృష్ణుడు C. అర్జునుడు D. ఇంద్రుడు

11. విద్యార్థులలో కిశోర్ బుద్ధిమంతుడు – ఇందలి షష్ఠి - ( )

A. నిర్ధారణ షష్ఠి B. కర్మణి షష్ఠి C. శేష షష్ఠి D. ఉపపద షష్ఠి

12. ' అనాదిగా సాగుతోంది అనంత సంగ్రామం ( )

అనాథునికీ ఆగర్భ శ్రీమంతునికీ మధ్య ' - అన్న కవి

A. శేషేంద్ర B. దాశరథి C. శ్రీ శ్రీ D. సి . నా . రె

13. జనతా శబ్దానికి అర్థం - ( )

A. జనుల అభిప్రాయం B. జనుల సమూహం

C. జనుల సంబంధం D. జనులకు సంబంధించింది

14. మ్రానుకి బహువచన రూపం - ( )

A.మ్రానులు B. మ్రాలు C. మ్రాకులు D. మ్రాన్లు

15. ఉ ఊ ఒ ఓ లు ఈవిభాగానికి చెందినవి ( )

A. ఓష్ఠ్యాచ్చులు B. ఓష్ఠ్య పశ్చాదచ్చులు C. అగ్రాచ్చులు D. నిరోష్ఠ్యాచ్చులు

16. నేర్పరి అన్న రూపం - ( )

A. కృదంతం B. తద్ధితాంతం C సమాసం D. క్త్వాంతం

17. హైరణ్యగర్భ వాగ్గుంసబృంద - దీనిలోని యతి పేరు ( )

A. వికల్ప యతి B. పరరూప యతి C. అంత్యోష్మసంధి వడి D. విశేష వళి

18. 'అగ్ని జల్లినా అమృతం కురిసినా అందం ఆనందం దాని పరమావధి' – అని చెప్పినవాడు ( )

A. తిలక్ B. శేషేంద్ర C . ఆరుద్ర D. పఠాభి

19. ' ఏ నసంత శోక భీకర తిమిర లోకైక పతిని' – అన్నవారు ( )

A. జాషువా B. దేవులపల్లి C. శ్రీ శ్రీ D. సి. నా. రె.

20. 'ఆశుకవితా సన్యాస మిప్పింపవే' అని ప్రార్థించిన కవి ( )

A. గురజాడ B. కందుకూరి C. రాయప్రోలు D. వేటూరి

21. చతుర్వేదుల నరసింహ శాస్త్రి కలం పేరు - ( )

A. ఆత్రేయ B. అమరేంద్ర C. ఆరుద్ర D. అజంతా

22. కొక్కొండ వెంకటరత్నం నడిపిన పత్రిక - ( )

A. సుజన రంజని B. చింతామణి C. ఆంధ్ర భారతి D. ఆంధ్రభాషా సంజీవని

23. 'పాలింకి పోవడాని కున్నట్టు మనసింకి పోవడానికీ

మాత్ర లుంటే ఎంత బావుండు' - అన్నవారు ( )

A. కొండేపూడి నిర్మల B. పాటిబండ్ల రజని C. జయప్రభ D. మందరపు హైమవతి

24. మధ్యాక్కర లో ఈ గణాలుంటాయి - ( )

A. 2 ఇంద్ర 1 సూర్య 2 ఇంద్ర 1 సూర్య B. 3 ఇంద్ర 1 సూర్య 5 సూర్య

C. 1 సూర్య 2 ఇంద్ర 2 సూర్య D. 3 ఇంద్ర 1 సూర్య 3 ఇంద్ర 1 సూర్య

25. ' నీది మంచి పద్యమా లేక ఫ్రెంచి మద్యమా' - అని ఎవరు ఎవరిని గురించి అన్నారు - ( )

A. సి. నా. రె. శేషేంద్రను గురించి B. శేషేంద్ర శ్రీ శ్రీని గురించి

C. శ్రీ శ్రీ శేషేంద్రను గురించి D. ఆరుద్ర శ్రీ శ్రీ ని గురించి

**Part - B Contd...**

## Part – B ( Marks: 50) A- 69

సూచన – ఈ భాగంలోని ప్రశ్నలకు సమాధానాలు విడిగా ఇచ్చే సమాధాన పత్రంలో రాయండి. ఈ భాగంలో II , III, IV నంబర్లుగల ప్రశ్నలు ఉన్నాయి. ఒక్కొక్క ప్రశ్నకు సమాధానాన్ని కొత్తపేజీ లో మొదలుపెట్టి రాయండి. ఈ ప్రశ్నపత్రాన్ని కూడా మీ సమాధాన పత్రంతో జత పరుస్తూ Part –A తో కలిపి ఇచ్చివేయండి.

---

II. ఈ కిందివాటిలో ఒక అంశాన్ని సమగ్రంగా చర్చించండి - 15

1. తెలుగు కథ , నవల – ప్రపంచీకరణ ప్రభావం
2. ఆధునిక కవిత్వం – ఆలంకారిక దృక్పథం
3. 20 వ శతాబ్దంలో మార్గసాహిత్యం
4. తెలుగు సాహిత్యం - స్త్రీవాద దృక్పథం
5. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధరంగాలలో తెలుగు వాడుక

III. కిందివాటిలో ఒక దానికి పరిశోధన ప్రణాళికను వివరించండి – 15

1. నేటి సాహిత్య ప్రక్రియగా నాటకం - సాధ్యాసాధ్యాలు
2. జానపద సాహిత్యం – సామాజిక కోణం
3. ఆధునిక పద్య కవిత్వం – సమకాలీనత
4. దళిత సాహిత్యం – ప్రపంచీకరణ
5. ప్రాథమిక విద్యా బోధన – తెలుగు మాండలికాలు

IV. కిందివాటిలో ఒకదానికి సమగ్ర విమర్శ రాయండి -. 20

A. నీరజ మిత్రుఁడేల ధరణీ గతుఁడయ్యెడు నొక్కొ యంచు వి
స్మేర మనస్కులై జనులు మెచ్చి నిజద్యుతి సూచుచుండఁ గా
నారదుఁ డేగు దెంచె గగనంబున నుండి సురేంద్ర మందిర
స్ఫార విలాసహాసి యగు పార్థు గృహంబునకుం బ్రియంబునన్

A-69

B. నేను చెమట బిందువుని

కండల కొండల్లో ఉదయించే లోకబంధువుని

గుండెలతో నాకు దోస్తీ

నేనుండేది బాధల బస్తీ

సింధువంత చరిత్ర నా పిడికిట్లో ఉన్నా

చెప్పకుండా మనిషిని చెక్కిన శిల్పిని

వెళ్ళిన పక్షుల గుంపులు వెనక్కి రాలేదని

ఆక్రోశిస్తున్న అడవుల్లో

చిక్కటి నక్షత్రాలు కలుపుకుని

చీకట్లు ఆస్వాదిస్తున్నా

స్మృతులతో అల్లిన పైటచెరగు పట్టుకుని

నా దేశం పాదాలు పెనవేసుకుంటున్నా

*********